# శ్రీనాథుడు విద్యాధికారిగా ఎవరి ఆస్థానంలో పనిచేశారు?

## ఏపీ డీసెట్ తెలుగు ప్రత్యేకం

డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు



### జనరల్ తెలుగు

- డీసెట్ పరీక్షలో జనరల్ తెలుగు అంశాలకు 20 మార్కులుంటాయి.
- అభ్యర్థులు 8, 9, 10 తరగతుల పాఠ్య పుస్తకాల్లోని అంశాలు జాగ్రత్తగా చదవాలి. వీటిలో పాఠ్యభాగం రచయిత పేరు, బిరుదులు, కవితా విశేషాలు, పాత్రలు, ప్రక్రియలకు సంబంధించిన అంశాలపై పట్టు సాధించాలి.
- అర్థాలు, నానార్థాలు, పర్యాయపదాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతి- వికృతులు, జాతీయాలు, అవ్యయాలు, క్రియలు వంటి భాషాంశాలపై ప్రశ్నలు అడుగుతారు.
- సంధులు, సమాసాలు, వాక్యాలు, పద్య లక్షణాలు (ఛందస్సు), అలంకారాలు వంటి వాటిపైనా ప్రశ్నలుంటాయి.
- గతంలో అడిగిన ప్రశ్నలపై అవగాహన పెంపొందించుకుని శ్రద్ధగా చదివితే తెలుగులో ఎక్కువ మార్కులు తెచ్చుకోవచ్చు.

### మాదిరి ప్రశ్నలు

1. 'అమ్మకోసం' పాఠ్యభాగం నన్నయ ఆది పర్వం ఏ ఆశ్వాసంలోనిది?
   1) ప్రథమాశ్వాసం
   2) తృతీయాశ్వాసం
   3) ద్వితీయాశ్వాసం
   4) పంచమాశ్వాసం
2. కిందివాటిలో నన్నయ కవితాగుణం కానిది?
   1) అక్షర రమ్యత
   2) నాటకీయత
   3) నానారుచిరార్థ సూక్తినిధిత్వం
   4) ప్రసన్న కథాకలితార్థయుక్తి
3. 'స్వభావం చేత ఐశ్వర్యం కలవాడు' అనే వ్యుత్పత్తి పదం?
   1) ఈశ్వరుడు 2) విష్ణువు
   3) ఇంద్రుడు
   4) ఐశ్వర్యవంతుడు
4. 'ధూర్జటి' అనే పదానికి అర్థం?
   1) బ్రహ్మ 2) శివుడు
   3) విఘ్నేశ్వరుడు 4) విష్ణువు
5. కింది వాటిలో రాజు అనే పదానికి నానార్థాలు ఏవి?
   1) చంద్రుడు 2) ఇంద్రుడు
   3) ప్రభువు 4) పైవన్నీ
6. శ్రీనాథుడు విద్యాధికారిగా ఎవరి ఆస్థానంలో పనిచేశారు?
   1) ప్రౌఢ దేవరాయులు
   2) పెద కోమటి వేమారెడ్డి
   3) ప్రోలయ వేమారెడ్డి
   4) మనుమ సిద్ధి
7. నవనాథ చరిత్ర రచయిత ఎవరు?
   1) పోతన 2) పెద్దన
   3) గౌరన 4) నాచన సోమన
8. 'సరససాహిత్య విచక్షుణుడు' అనే బిరుదున్న కవి ఎవరు?
   1) నాచన సోమన 2) గౌరన
   3) మారన 4) పెద్దన
9. 'ప్రతిజ్ఞ' పాఠ్యభాగం శ్రీశ్రీ రచించిన ఏ గ్రంథంలోనిది?
   1) చరమ రాత్రి 2) ఖడ్గసృష్టి
   3) మహాప్రస్థానం 4) మరో ప్రస్థానం
10. శ్రీశ్రీ రాసిన ఏ గ్రంథానికి 'నెహ్రూ సోవియట్ ల్యాండ్' అవార్డు లభించింది?
   1) మహాప్రస్థానం 2) మరో ప్రస్థానం
   3) సిప్రాలి 4) ఖడ్గసృష్టి
11. 'గులాబి అత్తరు' కథానిక రచయిత ఎవరు?
   1) వేలూరి శివరామశాస్త్రి
   2) గురజాడ
   3) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
   4) మొక్కపాటి నరసింహశాస్త్రి
12. ఉపమానానికి, ఉపమేయానికి భేదం లేనట్లు చేప్పె అలంకారం?
   1) ఉపమేయోపమాలంకారం
   2) రూపకాలంకారం
   3) ఉత్ప్రేక్ష 4) శ్లేష
13. మూడు గురువులుండే గణాన్ని ఏమంటారు?
   1) మగణం 2) భగణం
   3) తగణం 4) యగణం
14. 'వైనతేయుడు' అంటే ఎవరు?
   1) హనుమంతుడు
   2) హిమవంతుడు
   3) గరుత్మంతుడు
   4) జాంబవంతుడు
15. డాక్టర్ సి.నారాయణరెడ్డికి జ్ఞానపీఠ్ పురస్కారం ఏ గ్రంథం రాయడంతో లభించింది?
   1) కర్పూర వసంత రాయలు
   2) విశ్వంభర
   3) మధ్యతరగతి మందహాసం
   4) నాగార్జున సాగరం
16. డా.సి. నారాయణరెడ్డి 'జీవనభాష్యం' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు సంబంధించింది?
   1) పద్యకవిత్వం 2) గజల్
   3) హైకు 4) రుబాయీ
17. 'మ-స-జ-స-త-త-గ' అనే గణాలుండే వృత్తపద్యం?
   1) ఉత్పలమాల 2) చంపకమాల
   3) శార్దూలం 4) మత్తేభం
18. కింది వాటిలో 'వ్యర్థమైంది' అనే అర్థానిచ్చే జాతీయం ఏది?
   1) ముందు నుయ్యి వెనక గొయ్యి
   2) బూడిదలో పోసిన పన్నీరు
   3) ఆకాశపురాణం
   4) అందె వేసిన చెయ్యి
19. కిందివాటిలో ద్విగు సమాసాన్ని గుర్తించండి?
   1) నాలుగు వేదాలు 2) నూరు పద్యాలు
   3) పది గంటలు 4) పైవన్నీ
20. 'బంగారం' పదానికి ప్రకృతి రూపం?
   1) సువర్ణం 2) పుత్తడి
   3) భృంగారం 4) బృందారం
21. 'దినము దినము'అనే విగ్రహ వాక్యానికి సమాసం?
   1) అనుదినం 2) ప్రతిదినం
   3) నిరంతర దినం 4) శతదినం
22. కిందివాటిని జతపరచండి.
   జాబితా-I
   i) మిత్ర సాహస్రి శతకం
   ii) సభారంజన శతకం
   iii) భాస్కర శతకం
   iv) శ్రీకాళహస్తీశ్వర శతకం
   జాబితా-II
   a) ధూర్జటి
   b) కొండూరి వీరరాఘవాచార్యులు
   c) ఏలూరిపాటి అనంత రామయ్య
   d) మారద వెంకయ్య
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-b, ii-a, iii-d, iv-c
   3) i-d, ii-b, iii-a, iv-c
   4) i-c, ii-b, iii-a, iv-d
23. నారాయణ శతక రచయిత ఎవరు?
   1) వేమన 2) పోతన
   3) గౌరన 4) మారన
24. 'ప్రాణం' పదానికి వికృతి రూపం?
   1) పాణం 2) ప్రానం
   3) పానం 4) పణం
25. అక్షి, చక్షువు, నేత్రం అనేవి దేనికి పర్యాయ పదాలు?
   1) మన్ను 2) మిన్ను
   3) వెన్ను 4) కన్ను
26. 'గుశ్వం' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు సంబంధించింది?
   1) కథానిక 2) నాటిక
   3) వ్యాసం 4) వచన కవిత
27. 'అనుబంధాలు' పదంలో ఉన్న సంధి?
   1) అనునాసిక సంధి 2) త్రిక సంధి
   3) నుగాగమ సంధి
   4) లు, ల, న ల సంధి
28. సుఖముగా యుద్ధము చేయవీలుపడని వాడు'- అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
   1) ధర్మరాజు 2) భీముడు
   3) ధుర్యోధనుడు 4) కర్ణుడు
29. కరి మింగిన వెలగపండు- అనే సామెతలో 'కరి' పదానికి అర్థం?
   1) మొసలి 2) నెమలి
   3) చేయి 4) ఏనుగు
30. 'అజ్ఞానమనే అంధకారాన్ని పోగొట్టువాడు' అనే వ్యుత్పత్తి ఉన్న పదం?
   1) ఉపాధ్యాయుడు 2) గురువు
   3) అధ్యాపకుడు 4) ఆచార్యుడు
31. 'పెళ్లి, మనువు, వివాహం' అనే పర్యాయ పదాలున్న పదం ఏది?
   1) జర 2) అరణం
   3) పరిణయం 4) ప్రేమ
32. 'సందేశం' పాఠ్యబాగ రచయిత?
   1) నార్ల వెంకటేశ్వరరావు
   2) ఎస్. టి. జ్ఞానానంద కవి
   3) జాషువా
   4) బోయి భీమన్న
33. 'కూలీ నుండి కళాప్రపూర్ణ వరకు' అనే స్వీయ చరిత్ర రచయిత?
   1) జాషువా
   2) బోయి భీమన్న
   3) ఎస్. టి. జ్ఞానానంద కవి
   4 కొలకలూరి ఇనాక్
34. 'అహరహం' అనే పదానికి అర్థం?
   1) పగలు 2) రాత్రి
   3) ప్రతిదినం 4) ప్రతిరాత్రి
35. 'ఉత్కంఠ' అనే పదానికి అర్థం?
   1) ఉత్సాహం 2) దుఃఖం
   3) ఆశ్చర్యం 4) కుతూహలం
36. 'బాగా చదివితే మంచి మార్కులు వస్తాయి' – ఇది ఏ రకమైన సంశ్లిష్టవాక్యం?
   1) విధ్యర్థక 2) చేదర్థక
   3) అప్యర్థక 4) శత్రర్థక
37. 'ఇతిహాసం' అంటే అర్థం?
   1) గతంలో లేనిది
   2) భవిష్యత్తులో జరగబోయేది
   3) ఈ విధంగా జరిగింది
   4) పంచ లక్షణాలు కలిగింది
38. ఇనుడు పదానికి నానార్థాలు?
   1) సూర్యుడు 2) భర్త
   3) ప్రభువు 4) పైవన్నీ
39. కుండలి పదానికి నానార్థాలు?
   1) పాము 2) నెమలి
   3) వరుణుడు 4) పైవన్నీ
40. శశవిషాణం అనే జాతీయానికి అర్థం?
   1) చంద్రుడిలో మచ్చ
   2) చంద్రుడి వెన్నెల
   3) కుందేటి కొమ్ము
   4) చంద్ర గ్రహణం
41. అకాశపురాణం అనే జాతీయానికి అర్థం?
   1) అష్టాదశ పురాణాల్లో ఒకటి
   2) ఉప పురాణాల్లో ఒకటి
   3) అర్థం పర్థం లేని వ్యర్థ ప్రసంగం
   4) ఆకాశాన్ని గూర్చి చెప్పే గ్రంథం
42. 'భ-ర-న-భ-భ-ర-వ' అనే గణాలున్న వృత్త పద్యం?
   1) చంపకమాల 2) ఉత్పలమాల
   3) మత్తేభం 4) శార్దూలం

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 1 | 4) 2 | 5) 4 |
| 6) 2 | 7) 3 | 8) 2 | 9) 3 | 10) 4 |
| 11) 3 | 12) 2 | 13) 1 | 14) 3 | 15) 2 |
| 16) 2 | 17) 3 | 18) 2 | 19) 4 | 20) 3 |
| 21) 2 | 22) 1 | 23) 2 | 24) 3 | 25) 4 |
| 26) 2 | 27) 4 | 28) 3 | 29) 4 | 30) 2 |
| 31) 3 | 32) 2 | 33) 3 | 34) 3 | 35) 4 |
| 36) 2 | 37) 3 | 38) 4 | 39) 4 | 40) 3 |
| 41) 3 | 42) 2 | | | |

### గతంలో అడిగిన ప్రశ్నలు

1. శ్రీనాథుని చమత్కారానికీ, లోకానుశీలనకు, రసజ్ఞతకు, జీవిత విధానానికి అద్దం పట్టే రచనలు ఏ ప్రక్రియలో కనిపిస్తాయి?
   1) అశువు
   2) చాటువు 3) అవధానం
   4) అనువాదం
2. లక్ష్మీదేవికి భర్త అనే వ్యుత్పత్తి అర్థానిచ్చే పదం?
   1) వాణీపతి 2) ఉమాపతి
   3) శ్రియఃపతి 4) ఉషాపతి
3. భృంగం అంటే అర్థం?
   1) తుమ్మెద 2) దోమ
   3) చిలుక 4) చీమ
4. 'అమృత వాక్కు' అనే సమాసానికి విగ్రహ వాక్యం?
   1) అమృతం అనెడి వాక్కు
   2) అమృతం యెక్క వాక్కు
   3) అమృతం వంటి వాక్కు
   4) వాక్కు వంటి అమృతం
5. 'వర్షం వచ్చినా పంటలు పండలేదు' అనేది ఏ వాక్యం?
   1) చేదర్థక వాక్యం
   2) అప్యర్థక వాక్యం
   3) క్త్వార్థకం
   4) నిశ్చయార్థకం
6. 'అజంతా చిత్రాలు' పాఠ్యభాగం ఏ సాహిత్య ప్రక్రియకు చెందింది?
   1) యాత్రా చరిత్ర
   2) జీవిత చరిత్ర
   3) చరిత్ర
   4) స్వీయ చరిత్ర
7. గౌరన రచించిన హరిశ్చంద్రుడు పాఠ్యభాగం ఏ కావ్యంలోనిది?
   1) హరిశ్చంద్రుని కథ
   2) హరిశ్చంద్రోపాఖ్యానం
   3) సత్యహరిశ్చంద్ర
   4) సత్యశోధన
8. అజంతా గుహలు మొత్తం ఎన్ని?
   1) 69 2) 29
   3) 26 4) 28
9. 'వర్గ ప్రథమాక్షరాలకు 'న'కారంగానీ 'మ'కారం గానీ పరమైతే అదే వర్గానునాసికాలు అదేశమవుతాయి'. ఇది ఏ సంధి సూత్రం?
   1) సరళాదేశ సంధి
   2) అనునాసిక సంధి
   3) త్రిక సంధి
   4) నుగాగమ సంధి
10. కిందివాటిలో 'బహుప్రీహి' సమాసానికి ఉదహరణ ఏది?
   1) నీలవేణి
   2) దయాంతరంగుడు
   3) చతుర్ముఖండు
   4) పైవన్నీ
11. భూతకాలపు అసమాపక క్రియను ఏమంటారు?
   1) శత్రర్థకం 2) క్త్వార్థం
   3) చేదర్థకం 4) అప్యర్థకం
12. 'ఆ పట్టణంలో భవనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి'. ఇది ఏ అలంకారం?
   1) ఉపమా
   2) దృష్టాంతం
   3) ఆతిశయోక్తి
   4) ఉత్ప్రేక్ష

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 3 | 5) 2 |
| 6) 1 | 7) 2 | 8) 2 | 9) 2 | 10) 4 |
| 11) 2 | 12) 3 | | | |

NEET -2019
సాక్షి SAKSHI EDUCATION
Online Grand Tests
- Prepared by Sakshi Experts
- Students can practice test at any time& at any place.
Visit www.sakshieducation.com